క్లుప్తంగా

దోమల నివారణ మందు పిచికారీ

టేకుమట్ల: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పరిసరాల పరిశుభ్రతలో భాగంగా దోమల నివారణకు పంచాయతీ కార్యదర్శి అడగాని సాంబశివుడి ఆధ్వర్యంలో ఫాగింగ్ చేశారు. అలాగే గడ్డి, పిచ్చిమొక్కల నివారణకు ఆయా ప్రాంతాల్లో గడ్డి మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట సిబ్బంది సంజీవ్, బాలయ్య, రమణయ్య, అశోక్ ఉన్నారు.

డిప్యుటేషన్‌పై వెళ్తున్న పండితుడు!

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానంలో వేద పారాయణ పండితుడిగా విధులు నిర్వర్తిస్తున్న సుబ్రహ్మణ్యశర్మ డిప్యుటేషన్‌పై వెళ్తున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి డిప్యుటేషన్‌పై బుధవారం రిలీవ్ ఉత్తర్వులు వెలుబడినట్లు తెలిసింది. కాగా, ఆలయంలో వేదపారాయణ పండితుల కొరత ఉందని తెలిసింది.

సన్మానం

టేకుమట్ల: ఇందిరాక్రాంతి పథంలో భాగంగా టేకుమట్ల ధనలక్ష్మీ మండల సమాఖ్య ఎంపీఎంగా పసరగొండ మంజుల ఇటీవల బాధ్యతలు చేపట్టారు. దీంతో బుధవారం మండలంలోని అన్ని గ్రామాల వీఓఏల ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షులురాలు ఎల్లంకి హైమవతి, వీఓఏలు రమేశ్, తీగల స్వరూప, భూపెల్లి విజయ, శంకర్, కిరణ్, స్వాతి, భాగ్యశ్రీ, తిరుమల, సమ్మయ్య, తిరుపతి, శైలజ పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

రేగొండ: కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో పోచమ్మ బోనాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి మహిళలు బోనాలతో ఆలయానికి వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

మహదేవపూర్ సీఐ బదిలీ

కాళేశ్వరం: మహదేవపూర్ సీఐ రామచందర్ రావు బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని 1వ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కాగా, ఆయన కాళేశ్వరం దేవస్థానంలో మహాకుంభాభిషేకం, మహాశివరాత్రి ఉత్సవాలు, మే 15 నుంచి 26 వరకు నిర్వహించిన సరస్వతినది పుష్కరాలల్లో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు నిర్వహించారు. అంతే కాకుండా సర్కిల్‌పరిధిలో నేర నియంత్రణ, గంజాయి, డ్రగ్స్, గుట్కా తదితర మత్తుకు అలవాటు పడిన యువతకు కౌన్సిలింగ్‌లు నిర్వహించి నిలువరించారు.

ఆర్థిక సాయం

కాటారం: మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన వీరగోని కిరణ్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కిరణ్‌గౌడ్ కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో గ్రామానికి చెందిన తోటి స్నేహితులు, పెద్దలు రూ.1.30 లక్షల విరాళాలు సేకరించి బుధవారం ఆస్పత్రిలో కుటుంబ సభ్యులకు అందజేశారు.

పరామర్శ



టేకుమట్ల: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రకాశ్‌రెడ్డి మాతృమూర్తి లక్ష్మీబాయి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ పరామర్శించారు. రవీందర్, గాంధీ, శాస్త్రాల కిరణ్, బండి సదానందం ఉన్నారు.

అర్హులకు ఇళ్లు ఇవ్వాలి

కాళేశ్వరం: అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఇవ్వాలని ఎంపీడీఓ రవీంద్రనాథ్‌కు పలువురు ముస్లింలు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అనర్హుల పేర్లు తొలగించి, నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



రేగొండ: వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సెకండ్ ఎస్సై షాఖాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఆరెవాగు వంతెనపై ఏర్పడిన గుంతలు



సైడ్ వాల్ కూలిన బొగ్గులవాగు వంతెన



ప్రమాదకరంగా వంతెనలు

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

మల్హర్: మండలంలోని మల్లారం ఆరెవాగు వంతెన, కొయ్యూరు నాగులమ్మ సమీపంలోని ప్రాంతంలోని బొగ్గుల వాగు వంతెన, భూపాలపల్లి-పెద్దపల్లి జిల్లా సరిహద్దు మానేరుపై నిర్మించిన అడవి సోమన్‌పల్లి వంతెనలు ప్రమాదకరంగా ఉన్నాయి. వాహనదారులు ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నారు. మల్లారం ఆరెవాగు వాగు వంతెనకు పలు చోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కొయ్యూరు రోడ్డుపై లోలెవల్ కల్వర్టుపై ఉన్న సీసీ రోడ్డు పగులు ఏర్పడి గుంతలు పడ్డాయి. కొయ్యూరు బొగ్గుల వంతెనకు ఉన్న సైడ్



అడవి సోమన్‌పల్లి వంతెనపై తేలిన చువ్వలు

వాల్‌ను ఇటీవల లారీ ఢీకొట్టడంతో వాల్ సగ భాగం కూలిపోయింది. లారీ సైతం వాగులో పడిపోయిన విషయం తెలిసిందే. జిల్లా సరిహద్దు మానేరుపై నిర్మించిన అడవి సోవన్‌పల్లి వంతెనకు కాంట్రాక్టర్ ఓ వైపునకు మాత్రమే ఉన్న పిల్లర్ల మధ్యలోనే మరమ్మతు చేపట్టాడు. కానీ మరో మూడు చోట్ల చేపట్టలేదు. పనులు జరగని ప్రదేశంలోమాత్రం గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ వంతెనల మీదుగా నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. ఈ మార్గంలో ప్రయాణించే వారు ఏమాత్రం ఏమర పాటుగా ప్రయాణించిన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అధికారులు మాత్రం తాత్కాలిక మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు. భారీ వాహనాలు నడుస్తున్న క్రమంలో మూడు, నాలుగు రోజుల్లోనే మట్టి నింపిన చోట గుంతలు అవుతున్నాయి. జిల్లా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న వంతెనలకు శాశ్వత మత్తుతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



మల్లారం ఆరెవాగు వంతెనపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వర్షాలు వచ్చినప్పుడు గుంతల్లో నీరు చేరి కనపించడం లేదు. దీనిపై ఏమరుపాటుగా ప్రయాణిస్తే ప్రమాదాలు జరుగుతున్నాయి. గుంతలు పడకుండా శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలి.

- పులిగంటి రామన్న, చిన్నతూండ్ల, మల్హర్

పనులు పూర్తి చేయాలి



అడవి సోమన్‌పల్లి వంతెనపై పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలి. వంతెన పిల్లర్ మధ్యలో పని చేయని ప్రదేశంలో ఇనపురాడ్లు, పట్టీలు ఉడిపోయి పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వంతెన మీదుగా ప్రయాణం చేయాలంటే భయంగా ఉంది. ఎటువంటి ప్రమాదాలు జరుగక ముందే అధికారులు బాగు చేయించాలి

- శ్రీనివాస్, కుంబంపల్లి, మల్హర్

బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా..

- తహసీల్దార్ సునీత

మొగుళ్లపల్లి: బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా అని జీవితాంతం బిడ్డను పలు వ్యాధుల నుంచి తల్లిపాలు రక్షిస్తాయని తహసీల్దార్ సునీత అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రు పాలు తాగించాలని తెలిపారు. సూపర్‌వైజర్ రజిత, పం



ర్యాలీలో పాల్గొన్న తహసీల్దార్ సునీత

చాయతీ కార్యదర్శి నరేష్, అంగన్‌వాడి టీచర్లు రజిత, వెన్నెల, శ్రీమత, సప్న ,ఆశవర్కర్లు సుమలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి అర్బన్: ఐటీఐ ప్రవేశాలకు మూడో విడత దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాలల జిల్లా కన్వీనర్, స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ జుమ్లానాయక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత, ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 28న ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాక్ ఇన్ అడ్మిషన్లు తక్షణమే నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు 8500456034ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

'4చర్య తీసుకోవాలి'

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఓ ఉద్యోగిపై దేవాదాయశాఖ అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కిషన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ఉద్యోగి ఆలయ పరిపాలన వ్యవహారాల్లో చేతివాటం ప్రదర్శిస్తూ, ఆలయ సొమ్ము స్వాహా చేస్తున్నాడని ఆరోపించారు. సరస్వతి పుష్కరాల పనుల్లో అధికారితో కలిసి పర్సంటేజీలు పంచుకున్నట్లు తెలిపారు. అర్చక నియామకాల్లో సంబంధిత ఔత్సాహికుల నుంచి ఉద్యోగాల పేరిట డబ్బులు దండుకున్నారన్నారు. దుకాణ టెండర్లలో అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. అన్ని బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉండగా ఆలయ ప్రాంగణంలోని హోటళ్ల నిర్వహణకు టెండర్లు నిర్వహించకపోవడం ఏంటని ప్రశ్నించారు.

మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భూపాలపల్లి అర్బన్: మేడ్చల్ జిల్లాలో ఈ నెల 19 నుంచి 22 వరకు నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా శ్రేయస్సు కోసం చర్చలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని మేధావులు, యువకులు, ప్రజా సంఘాల నాయకులు తరలిరావాలని కోరారు. సుధాకర్‌రెడ్డి, సోతుకు ప్రవీణ్‌కుమార్, చంద్రమౌళి, యాకూబ్‌పాషా, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

బ్యాంకు ఇన్సూరెన్స్‌పై అవగాహన

టేకుమట్ల: బ్యాంకులో కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పాలసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ కుందెన శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని వెల్లంపల్లి, మందలోరిపల్లిలో బ్యాంకు ఇన్సూరెన్స్‌లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లోని అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, జన్‌ధన్ యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సలిగంటి సంపత్ ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

భూపాలపల్లి రూరల్: షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైన సంఘటన భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలో బుధవారం చోటు చేసుకొంది. వివరాలు ఇలా ఉన్నాయి.. నాగారం గ్రామంలోని రమేశ్‌కు చెందిన గుడిసె పైనుంచి కరెంటు వైర్ ఉంది. కాగా కరెంట్ వైర్ ఫెయిల్ అయి షార్ట్ సర్క్యూట్ కావడంతో గుడిసె అంటుకోని ఒక్కసారిగా మంటలు వచ్చాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు గమనించి నీళ్లు పోసి మంటలు ఆర్పేశారు. సుమారు రూ.80వేల వరకు ఆస్తి నష్టం పాటు, రూ.60 వేల నగదు, బంగారు కమ్మలు, సర్టిఫికెట్స్, దస్తులు కాలి పోయాయని బాధితుడు తెలిపారు.



దగ్ధమైన గుడిసె

తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

జిల్లా ఫొటోగ్రాఫర్ల కార్యవర్గానికి సన్మానం

కాళేశ్వరం: ఇటీవల ఎన్నికై న జిల్లా ఫొటోగ్రాఫర్ల కార్యవర్గ సభ్యులను మహదేవపూర్ మండల ఫొటోగ్రాఫర్లు ఘనంగా సన్మానించారు. బుధవారం మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతనంగా నియమితులైన భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బండ రఘోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కనుకుల శివ, కోశాధికారి ఎల్దండి రాకేశ్‌ను సన్మానించారు. అలాగే టేకుమట్ల మండల అధ్యక్షుడు సదానందం, ప్రధాన కార్యదర్శి దేవేందర్, రేగొండ మండల అధ్యక్షుడు జంబుల రఘుపతి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాముల రాజేందర్, మహాముత్తారం మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి రాజబాబును ప్రత్యేకంగా ఆహ్వానించి



సన్మానిస్తున్న మండల ఫొటోగ్రాఫర్ల బృందం

సన్మానం చేశారు. కార్యక్రమంలో మహదేవపూర్ మండల అధ్యక్షుడు మేకల రాజేశ్, ఉపాధ్యక్షుడు కావేరి సంతోశ్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల నరసింహస్వామి, గౌరవ అధ్యక్షుడు బుర్ర లింగయ్య గౌడ్, జయంత్, కుమార్, సమ్మయ్య, రాజు, సడవలి తదితరులు పాల్గొన్నారు.

డెడ్ స్టోరేజ్‌లో గణపసముద్రం చెరువు

- రామప్ప నుంచి నీటిని విడుదల చేయాలి
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



చెరువును పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

గణపురం: కాకతీయులు నిర్మించిన అతి పెద్ద చెరువుల్లో గణపసముద్రం చెరువు ఒకటని ప్రస్తుతం దాని పరిస్థితి కేవలం 14 ఫీట్ల డెడ్ స్టోరేజీలో ఉందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం బీఆర్‌ఎస్ నాయకులతో కలసి గణపసముద్రం చెరువును సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపసముద్రం చెరువు కింద అధికారికంగా 5,000 ఎకరాలు అనధికారికంగా మరో 5,000 ఎకరాల వరి సాగవుతుందని తెలిపారు. 31 అడుగుల స్టోరేజీ కలిగిన ఈ చెరువు ప్రస్తుతం వర్షాలు సంవృద్ధిగా కురువక ఇప్పటి వరకు 14 అడుగుల నీటి మట్టం మాత్రమే ఉందన్నారు. ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడే చెరువు నింపేలా దేవాదుల ప్రాజెక్టు నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా నీళ్లు తీసుకురావాలని, గత ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. కానీ ఈ అసమర్థ ప్రభుత్వం ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదన్నారు. తక్షణమే ఇరిగేషన్ అధికారులు, కలెక్టర్ స్పందించి గణపసముద్రాన్ని నీటితో నింపాలని లేక పోతే ఆయకట్టు కింద ఇప్పటికే రైతాంగం నాట్లు వేసారని పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పొలసాని లక్ష్మీనరసింహారావు, మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఖాతా ఉండాలి

కాళేశ్వరం: గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని ఆర్‌బీఐ డీజీఎం జగదీశ్ అన్నారు. బుధవారం ముత్తారం, మహదేవపూర్ సీఎఫ్‌ఎల్ ఆధ్వర్యంలో మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన జన సురక్ష క్యాంపునకు ముఖ్య అతిథిగా ఆర్‌బీఐ డీజీఎం జగదీశ్, ఎస్‌బీఐ ఎల్‌డీఎం తిరుపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖాతా లేని వారికి జన సురక్ష క్యాంపులో భాగంగా అక్కడికక్కడే ఖాతాలో ఓపెన్ చేస్తామన్నారు. ఏపీవై, సుకన్య సమృద్ధి యోజన పథకం, ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం, సైబర్ క్రైమ్స్, రీ కేవైసీ గురించి క్లుప్తంగా వివరించారు. కాళేశ్వరం యూబీఐ మేనేజర్ నవీన్, ముత్తారం, మహదేవపూర్ సీఎఫ్‌ఎల్ బాలకృష్ణ, రాజేశ్, నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్యాంకు అధికారి

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై హేమ

చిట్యాల: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హేమ అన్నారు. బుధవారం మండలంలోని ఒడితల గ్రామంలోని శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొవద్దని సూచించారు. ఎట్టి పరిస్థితిలో ఏపీకే ఫైల్స్‌ని డౌన్‌లోడ్ చేయకూడదని పేర్కొన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ సతీశ్, పోలీస్ సిబ్బంది లాల్‌సింగ్, రమణ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్సై హేమ

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు సందీప్

కాటారం: ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ శాఖ యాంత్రీకరణలో భాగంగా మహదేవపూర్ వ్యవసాయ శాఖ కాటారం సబ్ డివిజన్‌కి రూ.63 లక్షల విలువ చేసే 722 వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. 10 ఏళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ రైతులను ఏనాడు పట్టించుకోలేదని వ్యవసాయ యాంత్రీకరణను స్వస్తి పలికిందన్నారు. సబ్ డివిజన్‌లోని రైతులు క్లస్టర్ ఏఈఓలను సంప్రందించి పూర్తి వివరాలు తెలుసుకొని అవసరమైన పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, నాయకులు మేడిపల్లి కిరణ్, బానోతు రాజు, సంపత్‌రెడ్డి, మారగోని శ్రావణ్, బషీర్‌ఖాన్, శంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీమల సందీప్

గణపురం: నివాళులర్పిస్తున్న సీఈ ప్రకాశ్



చిట్యాల: నివాళులర్పిస్తున్న ఏవైఎస్ నాయకులు



మల్హర్‌లో..



జయశంకర్ ఆశయ సాధనకు కృషి

ప్రొఫెసర్ జయశంకర్‌సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గణపురం మండలంలోని చెల్పూరు కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో సీఈ చిట్టాప్రగడ శ్రీ ప్రకాశ్ పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం శ్రమించిన మహోన్నత వ్యక్తి మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్



భూపాలపల్లి రూరల్: జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అధికారులు



మల్హర్: పెద్దతూండ్ల జిల్లాపరిషత్ పాఠశాలలో..



కాటారంలో..



మొగుళ్లపల్లిలో..

గద్దర్‌కు ఘన నివాళి

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పిక కిరణ్ ఆధ్వర్యంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య నాయకులతో కలిసి మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి జనార్దన్, పార్వతి, సమ్మయ్య, బాపు, సరస్వతి, సంజీవ్, లక్ష్మణ్, సత్యం పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు